విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

సిపిఐ బహిరంగ సభను జయప్రదంచేయండి

-- సిపిఐ నెల్లూరు నగర సమితి --

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : సిపిఐ నాయకత్వంలో రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో ఈనెల 17వ తేదీని విశాఖపట్నం ప్రారంభమైన బస్సు యాత్ర 29వ తేదీ సాయంత్రం 4.30 గంటలకు నెల్లూరు నగరానికి చేరుకోవాలని అందుకు వెంకటేశ్వరపురం వద్ద ఈ బస్సు యాత్రకు స్వాగతం పలికి నగరంలోని ఏబీఎన్ స్కూల్ మైదానం వద్దకు చేరుకోవడం జరుగుతుంది అక్కడ నుండి బహిరంగ సభ జరిగే టౌన్ హాల్ వరకు భారీ ఎత్తున ప్రజానాట్య మండలి కళాకారులతో ప్రదర్శన జరుగుతుంది. అనంతరం టౌన్ హాల్లో బహిరంగ సభ జరుగు తుందని ఈ కార్యక్ర మంలో పెద్ద ఎత్తున సిపిఐ కార్యకర్తలు అనుబంధ సంఘాల కార్యకర్తలు నాయకులు ప్రజా సం ఘాల నాయకులు పార్టీ సానుభూతిపరులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ నగరకార్యదర్శి అరిగెల నాగేంద్రసాయి తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాలకొండయ్య బస్సు యాత్ర యొక్క ఆవశ్య కతను సభ్యులకు వివరిస్తూ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ యొక్క ఆవశ్యకతను తెలియ జేయడం ఈ బస్సు యాత్ర ఎంత దోహదం పడుతుందని ఇప్పటికీ పలు జిల్లాలలో ఈ యాత్రకు ప్రజలు నీరాజనాలు పలుకు తున్నారని అందులో భాగంగా ఈనెల 29వ తేదీ నెల్లూరుకు విచ్చేయు బస్సు యాత్రకు నగరం లోని అన్ని శాఖలు, అదేవిధంగా ప్రజాసం ఘాలు ముఖ్యంగా యువజన విద్యార్థి కార్మిక సంఘాలు జలాన్ని సమీకరించి ఈ బహిరంగ సభను జయప్రదంచేయాలని ఈ బహిరంగసభ యొక్క విశిష్టతను తెలియజేస్తూ విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ బస్సు యాత్ర నెల్లూరు నగరానికి విచ్చేసిన సంద ర్భంగా నగరంలోని పలు ప్రధాన కోడలు పెద్ద ఎత్తున పార్టీ జెండాలు బ్యానర్లతో అలంకరించాలని సమావేశం నిర్ణయించింది.ఈ సమావేశానికి జిల్లా భవననిర్మా ణ కార్మిక సంఘం కార్యదర్శి ముక్తియార్అధ్యక్షతన జరిగింది ఈసమావేశంలో సిపిఐ జిల్లా కార్య దర్శిదామాఅంకయ్య సీనియర్ నాయకులువిరామరాజుకేఆంజనేయులుపలుశాఖలకార్యదర్శులుపాల్గొన్నారు

కావలిరెడ్డి వెంకటసుబ్బారెడ్డికి ఎంపి ఆదాల నివాళులు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: తోటపల్లిగూడూరు మండలం కొత్తకోడూరు గ్రామానికి చెందిన కావలిరెడ్డి వెంకటసుబ్బారెడ్డికి నెల్లూరు ఎంపి, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి నివాళులు అర్పించారు. ఆదివారం కొత్త కోడూరులోని కావలిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి నివా సానికి చేరుకున్న ఎంపీ ఆదాల కావలిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి పార్థివ దేహానికి పూలమాలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కావలిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి మృతి పట్ల విచారణ వ్యక్తం చేసిన ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆయన కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కావలిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి పార్థివ దేహానికి నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డిరంగారెడ్డి నివాళులర్పించారు. కావలిరెడ్డి వెంకటసుబ్బారెడ్డికి నివాళులు అర్పించిన వారిలో జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి,వైస్సార్సీపీ నాయకులు, స్వర్ణ వెంకయ్య, శివ సునీల్ కుమార్ రెడ్డి, గునపాటి రమేష్ రెడ్డి, కొండేటి నరసింహారావు, అబూబక్కర్, వేలూరు శ్రీధర్ రెడ్డి, దాసరి రాజేష్, ముడియాల రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

సేవకు ప్రతిరూపం మదర్ థెరిస్సా : చీదరాల చెన్నయ్య

విశాలాంధ్ర - నెల్లూరు: మదర్ థెరిస్సా 123వ జయంతి సందర్భంగా దగదర్తి మండలం నారాయణపురం (తురిమర్ల)లోని ఎమ్‌పిపి స్కూలు నందు విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభుత్వ డాక్టర్ ఎన్.ఏడుకొండలు మాట్లా డుతూ సేవకు ప్రతిరూపం మదర్‌థెరిస్సా.మదర్‌థెరిస్సా అందరికీ ఆదర్శమని ఆమె సేవల్ని కొనియాడారు. స్కూలు ప్రధానోపాధ్యాయులు, తిక్కన రచయితల సంఘం కార్యదర్శి చీదరాల చెన్నయ్య మాట్లాడుతూ మధర్ థెరిస్సా ప్రపంచం లోనే విశ్వమాతగా పేరుగాంచిందని, ఆమె సేవలు మనందరికీ శిరోధార్యమని శ్లాగించారు. అనంతరం డాక్టర్ ఏడుకొండలు పాఠశాలలో అమలయ్యే ఎమ్.డి. ఎమ్. పథకంలో అమలవుతున్న భోజనాలను పరిశీలించారు. మధర్ థెరిస్సా వేషధారణ చిన్నారులకు నగదు బహుమతి అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.క ల్పన, ఎస్.కె.అబ్దుల్ సలాం, బి.పద్మజ, షేక్ ఖాజా మొహిద్దీన్, కె. అనన్య సుష్మ, ఎ.శారదా తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐ కళాశాలలో ఉద్యోగాలకు దరఖాస్తులు స్వీకరణ

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటిఐ) లో కాంట్రాక్టు ప్రాతిపదికన కాపలాదారు ఉద్యోగముకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి హెచ్ హర్షవర్ధన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్కిల్ డెవలప్మెంట్, శిక్షణ శాఖ నెల్లూరు జిల్లాకు సంబంధించి కాపలాదారుకు ఒక పోస్ట్ ఖాళీగా ఉందని దానికి అర్హత కలిగిన వ్యక్తులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తు చేయు అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, షెడ్యూల్ కులాలకు చెందిన అభ్యర్థి(ఎస్సీ, ఎస్టీ), శరీర దృఢకారులై 30-9-2023 నాటికి 47 సంవత్సరాల లోపు వారై ఉండాలని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 4-9-2023న ఉదయం 10 గంటల 30 నిమిషములకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు టిఆర్ఆర్ కాలేజీ పక్కన ఉన్న ఐటిఐ కాలేజ్ నందు హాజరుకావాలని ఆయన తెలిపారు.

ఉమ్మడి ప్రకాశం జిల్లా నాయి బ్రాహ్మణ పేద విద్యార్థుల ప్రతిభా పురస్కారాలు

విశాలాంధ్ర - కందుకూరు : రూరల్ ఉమ్మడి ప్రకాశం జిల్లా నాయీ బ్రాహ్మణ పేద విద్యార్థుల ప్రతిభా పురస్కారాలు మరియు స్కాలర్షిప్ల భాగంగా కందుకూరు పట్టణంలో పాంప్లెట్ ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. కందుకూరు నియోజకవర్గం పరిధిలోని నాయీ బ్రాహ్మణ పేద విద్యార్థులు సెప్టెంబర్ 24వ తేదీ, ఆదివారం ఒంగోలు నగరంలోని కాపు కళ్యాణ మండపంలో నిర్వహించ తలపెట్టిన స్కాలర్ షిప్ కార్యక్రమానికి విద్యార్థుల యొక్క అప్లికేషన్లు ఈనెల 10వ తేదీ లోగా రాఘవ బుక్ డిపో ,ప్రకాశం భవనం ఎదురు. ఒంగోలు అడ్రస్‌కు అందజేయాలని ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు పొతకమూరి మధు బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి వల్లూరు కోటేశ్వరరావు, ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న రంగయ్య ,రాష్ట్ర కార్యదర్శి కరేటి వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు అన్నవరపు వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షులు బల్లిపల్లి వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు పొతకమూరి మధుబాబు, జిల్లా ఉద్యోగుల సంఘం ట్రెజరర్ పాతపాటి మధు బాబు, జిల్లా సభ్యులు ముద్దపాటి పాటి వెంకటరావు, గుంటూరు జిల్లా మహిళా సంఘం సభ్యురాలు కొచ్చర్ల వరలక్ష్మి మరియు నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కందుకూరు నియోజకవర్గ సభ్యులు బల్లపల్లి మాల్యాద్రి పాల్గొన్నారు. పేద విద్యార్థుల స్కాలర్షిప్ కార్యక్రమాన్ని జిల్లా నలుమూలలోనున్నవిద్యార్థులు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా పలువురు వక్తలు వ్యాఖ్యానించారు.

షుగర్ ఫ్యాక్టరీ భూములు అమ్మకం కానివ్వం

: పోలంరెడ్డి దినేష్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: షుగర్ ఫ్యాక్టరీ భూములు అమ్మకంకానివ్వమని కార్మికులు భాగస్వామ్య రైతుల పక్షాన పోరాడతాంషుగర్ ఫ్యాక్టరీభూములుప్రజాప్రయోజనాలకోసం మాత్రమే ఉపయోగించాలని ప్రతీ అడుగు ప్రజలకోసం కార్యక్రమంలో బాగంగా కోవూరుపంచాయితిపరిధిలోని చుందుగుంట అంతీ కాలనీసందర్శించిన పోలంరెడ్డి దినేష్ రెడ్డి ప్రత్యేకంగా కోవూరు షుగర్ఫ్యాక్టరీనిసందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చక్కర కర్మాగారం 48 శాతం రైతుల భాగస్వామ్యం తో ఏర్పాటు చేయబడిన ఫ్యాక్టరీ అని ఈ భూములు మీద హక్కు ప్రభుత్వానికి రైతులకు సమిష్టిగా ఉందని తెలిపారు.గత ప్రభుత్వంలో చక్కర కర్మాగారం మీద మూడు కమిషన్లు వేయడం జరిగిందని నేషనల్ రోడ్డు విస్తరణలో భాగంగా పోయిన భూమి నష్టపరిహారం డబ్బులు కార్మికుల బకాయిలు కోసం ఇవ్వడం జరిగిందని తెలిపారు. షుగర్ ఫ్యాక్టరీ భూములు అమ్ముకోవాలని ఏనాడు కూడా తెలుగుదేశం ప్రభుత్వం ఆలోచన చేయలేదని కానీ నేటి ప్రభుత్వం భూములు అమ్ముకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తోందని వందల కోట్ల విలువైన భూములు అన్యాక్రాంతం చేసే ఆలోచనలో ఉందన్నారు. కమిషన్ల కోసం శాసన సభ్యులు కూడా సిద్ధంగా ఉన్నారని ప్రజలు భాగస్వామ్య రైతులు ఆందోళన చెందుతున్నారని ఎటువంటి పరిస్థితుల్లోనూ ఈ భూములు అన్యాక్రాంతం కానివ్వమని తెలిపారు.ఈ భూములు ప్రజా ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించాలని లేని పక్షంలో అఖిల పక్షం తో కలిసి భాగస్వామ్య రైతులను ఏకం చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. షుగర్ ఫ్యాక్టరీ భూములు అన్యాక్రాంతం కాకుండా అడ్డుకుంటామని తెలిపారుఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

"ప్రైడ్ ఇండియానేషనల్ నంది అవార్డు"అందుకున్న రాచపాలెంరఘు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: శిఖరం ఆర్ట్సఆధ్వర్యంలోన్యూ ఢిల్లీ లోని ఆంధ్ర,తెలంగాణ భవన్ నందు 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక లలో భాగంగా ప్రముఖులకు "ప్రైడ్ ఇండియా నేషనల్ నంది అవార్డు" ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ నెల్లూరుకు చెందిన రత్నమ్మ చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు నెల్లూరు జిల్లాలో చేస్తున్న గత 29 సంవత్సరాలు చేస్తున్న సేవా కార్యక్ర మాలను అభినందిస్తూ అవార్డు బహూకరించడం జరిగింది. ఈసంద ర్భంగా రాచపాలెం రఘును ఆమ్ ఆద్మీ పార్టీ శాసనసభ్యులు అఖిలేష్ త్రిపాఠి చేతుల మీదుగా " ప్రైడ్ ఇండియా నేషనల్ నంది అవార్డు " ను అందజే శారు. ఈకార్యక్రమంలో ఆదాయ పన్నుశాఖ అడిషనల్ కమీషనర్ ఎ.వెంకటరావు, ఆదాయ పన్ను యూనియన్ లీడర్ డి.నాగేశ్వ రరావు, యువకళా వాహిని అధ్యక్షులు లంకా లక్ష్మీ నారాయణ, రచయిత మురళీమోహన్ రాజు, శిఖరం ఆర్ట్స్ దియేటర్స్ ఫౌండర్ గొల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అయ్యోరు చేతి నుంచి అద్భుతాలు

- పనికిరాని వస్తువులతో బొమ్మలు
- చిత్రకళారత్న జాతీయ గౌరవ పురస్కానికి ఎంపిక

విశాలాంధ్ర - నెల్లూరు కార్పొరేషన్: ఏ వస్తువు అయినా ఆయన చేతిలో పడితే అద్భుత కళాఖండమే.. సుద్ద ముక్కలు, పెన్సిళ్లు, ఆయన దగ్గరకు చేరితే కళాఖండాలు మారి పోతాయి. ఆయన వృత్తి రీత్యా ఉపాధ్యాయుడు. ప్రవృత్తి బొమ్మలు గీయడం,కళాఖండాలు సృష్టించడం. గత పాతికేళ్లుగా చిత్రలేఖనం, సూక్ష్మ కళాఖం డాలు సృష్టిస్తూ అందరి దృష్టి ఆకర్షిస్తు న్నారు.. ఆయన పేరు గొర్ల జయరాములు.. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని బుజబుజనెల్లూరు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు.. విశ్వకర్మ సేవాట్రస్ట్ జాతీయ పురస్కారానికి ఎం పికైన సందర్భంగా చిత్రకళల అయ్య వారిపై విశాలాంధ్ర ప్రత్యేక కథనం..గొర్ల జయరాములు మర్రిపాడు మండలం పల్ల వోలు పంచాయతీలోని తిక్కవరం పాఠశాలలో నాలుగో తరగతి వరకు చదివారు. ఆ తర్వాత అయిదు నుంచి పదో తరగతి వరకు గండిపాళెం గురుకుల పాఠశాలలో చదివారు. అక్కడి చిత్రలేఖనం ఉపా ధ్యాయుడు షేక్‌నజీం ప్రోత్సాహంతోశిల్పకళ,మైక్రోఆర్ట్స్ చిత్రలేఖనంలో ప్రావీణ్యం సంపాదిం చారు. మర్రిపాడు మండలం పల్లవోలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పనిచేశారు. తన గురువు నజీం ప్రోత్సాహంతో శిల్పకళ, మైక్రో ఆర్ట్స్ చిత్రలేఖనంలో అద్భుతాలు సృష్టిస్తున్నారు. అగ్గిపుల్లలు, సుద్ద ముక్కలు, సబ్బుబి ళ్లలు ఆయన వద్దకు చేరాయంటే అద్భుతమైన కళాఖండాలుగా మారిపోతాయి.

ఏ వస్తువులైనా బొమ్మలే : కాదేదీ బొమ్మలకు అనర్హం ఏవైనా బొమ్మలకు అర్హతే. అగ్గిపుల్ల, ఇసుక, బియ్యం గింజలు, గాజు ము క్కలు,రాగిఆకులు, వెదురుముక్కలు,సబ్బులు,చాక్పసులు, డిస్పోజ బుల్ ప్లేట్లతో జాతీయ నాయకులు, దేవుళ్లు, రాజకీయ నాయ కులు, భారత దేశానికే వన్నె తెచ్చిన తాజ్మహల్, చార్మినార్, పుణ్య క్షేత్రమైన తిరుమల వెంకటేశుని బొమ్మల్ని అత్యంత నైపు ణ్యంగా చెక్కడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య సబ్బుబిళ్లలతో చదువుల తల్లిసరస్వతీదేవిని, కృష్ణ భగవాన్, తాజ్ మహల్, షిర్డిసా యి బాబా, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ఇందిరాగాంధీ, తల్లి ఒడిలో బిడ్డలను అత్యంత అద్భుతంగా చెక్కారు.

చాక్ పీసులతో 250కి పైగా బొమ్మలు: చాక్ పీసులతో 250కి పైగా శిల్పాలు చెక్కారు. 16 లింకులు చైను చెక్కడం ఆయన కళా నైపుణ్యానికి నిద ర్శనం.

సమాజంలో నేటి స్త్రీని తలపించే విధానం అత్యంత ప్రశంసనీయం. పెన్సిల్ ముక్కలపై గాంధీ, స్టాట్యూ ఆఫ్ లిబర్టీ, సాయిబాబా, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి, గాజు ముక్కలతో కోడిపుంజు, రకరకాల చిత్రాలను చెక్కారు. విత్తనాలు, గింజలతో విద్యా ర్థులకు ఉపయోగపడే ఎన్నో చిత్రాలు ఆవిష్కరించారు. 2002లో నెల్లూరు టౌన్ హాల్లో, నెల్లూరులో నిర్వహించిన విజ్ఞాన మేళాలో చిత్రాలను ప్రదర్శిం చారు. ఆయన చిత్ర కళాఖండాలు అందరినీ అబ్బురపరిచాయి.

సుద్దముక్కలతో ఎర్రకోటపై జెండా ఆవిష్కరణ: సుద్దముక్కలతో ఎర్రకోట నమూనాను రూపొందించి దానిపై ఎగిరే త్రివర్ణ పతాకం వద్ద కపోతాన్ని ఎగురవేస్తూ శాంతికి భారతదేశం నిలయమని చాటి చెప్పారు.మొత్తం 20 సుద్ద ముక్క లతో ఎర్రకోట వద్ద ఎగురుతున్న త్రివర్ణ పతాకంపై కపోతం ఉన్న నమూనాను లపాటు శ్రమించి రూపొందించారు. 5.5సెం.మీ.ఎత్తు,6సెం.మీ.పొడవు వెడల్పుతో దీనిని తయారుచేశారు. రెండు రోజులు శ్రమపడి ఎర్ర కోట పైపతాకావిష్కరణ రూపొందించారు. ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే..

విశ్వకర్మ జాతీయ పురస్కారానికి ఎంపిక: విశ్వకర్మ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ పురస్కార కార్యక్రమం సెప్టెంబరు పదోతేదీన విజయవాడలోని చిట్టినగర్ లో నిర్వహిస్తున్నారు. జాతీయపురస్కార వేడుకల్లో గత పాతికేళ్లుగా చిత్రకళారంగంలో విశేష సేవలందిస్తున్న గొర్ల జయరాములుకు చిత్ర కళారత్న జాతీయ పురస్కారం అంద జేస్తారు. గొర్ల జయరాములు(సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు,బుజ బుజ నెల్లూరు)ను చిత్ర కళారత్న జాతీయ పురస్కారంతో సన్మానిస్తారని ట్రస్ట్ కమిటీ సభ్యులు బ్రహ్మ శ్రీ మాచవరం గౌరీ శంకరాచార్యులు , బాల బ్రహ్మచారి తెలిపారు. గొర్ల.జయరాములు చిత్రకళారంగములో 25సంవత్సరాలనుంచి విశిష్ట సేవలందించినందుకు "చిత్రకళారత్న"బిరుదుతో జాతీయ గౌరవ పురస్కారంకు ఎంపిక చేసినట్లు విశ్వ కర్మ సేవ ట్రస్ట్ కమిటీ సభ్యులు మాచవరంగౌరీశంకరాచార్యులు, బాల బ్రహ్మచారి తెలియచేశారు.

సికిందర్ చాయ్ కార్పొరేట్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరులో ప్రఖ్యాతిగాంచిన చాయ్ బ్రాండ్ సికందర్ టి కార్పొరేట్ కార్యాలయం ప్రారంభమైంది. ప్రముఖ న్యాయవాది మల్లిరెడ్డి కోటారెడ్డి ఆదివారం రిబ్బన్ కత్తిరించి కార్యాలయాన్ని ప్రారంభించారు. చైర్మన్ ఛాంబర్‌ను రాజీ యాడ్స్ అధినేత అలంకార్ పెంచలయ్య ప్రారంభించారు. సంస్థ బ్రోచర్ను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సికందర్ చాయ్ సంస్థ లోగోను ప్రముఖ వ్యాపారవేత్త చంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆడి యో వీడియో ప్రదర్శన జరిగింది.సికందర్ టీ(చాయ్)సంస్థ అధినేత అఖిల్ మాట్లాడుతూ మేము ప్రారంభించిన సికందర్ చాయ్ టీ సెంటర్లు నెల్లూరు ప్రజల అభిమానాన్ని ఎంతగానో పొందాయని అన్నారు. నెల్లూరులో 22 శాఖలకు విస్తరించడమే దీనికి ప్రధాన కారణమన్నారు. ఇంతగా ఆదరణ పొందిన సికందర్ టీ రుచిని ఇతర జిల్లాలకు,పక్క రాష్ట్రాలకు కూడా చూపించాలనే కోరిక ఉందని పేర్కొ న్నారు. ఈ బాధ్యతలను మార్కెటింగ్ యువకెరటం, డైరెక్టర్ రాహిల్ తాజ్ స్వీకరించారని తెలిపారు. సంస్థ డైరెక్టర్ రాహిల్ తాజ్ మాట్లా డుతూసి కందర్ చాయ్‌ని అన్ని ప్రాంతాలకు విస్తరించాలనే ఉద్దేశంతోనే ఈ కార్పొరేట్ఆఫీస్‌ను ప్రారంభించామని తెలిపారు. సికందర్ (చాయ్) టీ ఫ్రాంచైజీ కావలసినవారు శాంతినగర్ (బట్వాడి పాలెం) లోని కార్పొరేట్ఆఫీస్‌కురావాలని,లేదా7032174231కుసంప్రదించాలనికోరారు.

అదుపు తప్పి లోయలో పడిన ధాన్యం లోడ్

--- లారీ డ్రైవర్ మృతి ---

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు చిట్వేలి ఘాట్ రోడ్డులో రాపూరు నుండి 10 మైల్ ఘాట్ రోడ్డు వద్ద శనివారం రాత్రి రాజంపేట నుండి నెల్లూరుకు ధాన్యం లోడుతో వస్తున్న టర్బో లారీ రాపూరుకి 10 కిలో మీటర్ వద్ద అదుపు తప్పి ఘాట్ రోడ్డు 100 అడుగులలోతు లోయల్లో పడిపోవడం డ్రైవర్ శీను లారీలోనే ఇరుక్కొని మృతి చెందడం జరిగింది. క్లీనర్ పరిస్థితి విషమమం రాపూరు పోలీస్టేషన్ కు సమాచారంతో ఎఎస్ఐ వేంకటేశ్వరావు సిబ్బందితో సంఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదుచెసి దర్యాప్తుచెస్తున్నారు.

వినియోగదారులకు రక్షణ కల్పించాలి

- లోక్‌సత్తా నేతమాలకొండారెడ్డి

విశాలాంధ్ర - కావలి: వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి వినియోగదారులకు రక్షణ కల్పించాలని లోక్సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు ఎం మాలకొండా రెడ్డి పేర్కొన్నారు. తూకాల్లో తేడాలు, ధరల్లో వ్యత్యాసము, కల్తీల జోరు ఎక్కడ చూసినా కనపడుతుందన్నారు. ప్రతి వినియోగదారుడు తప్పక రసీదు తీసుకోవాలని, నష్టపోయినప్పుడు రసీదుతో వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి నష్టపరిహారం పొందవచ్చని తెలిపారు. ప్రజలు, పౌర సంస్థలు నిరంతరం ప్రజలను చైతన్య పరిచి సమాజంలో కల్తీలు లేని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడానికి చట్టాలను పటిష్టంగా అమలు చేసి వినియోగదారులకు రక్షణ కల్పించాలని కోరారు.

ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర - కావలి: ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ ఘనీ బాషా అన్నారు. ఆదివారం ఉదయం ఆయన పనిమీద బజారుకు వెళుతున్న సమయంలో కావలి పట్టణ జనతా పేట ఉదయగిరి బ్రిడ్జి వద్ద రొడ్డు దాటుటకు అర్ధగంట నుండి ఇబ్బంది పడుతున్న (దివ్యాంగురాలు) సుబ్బరత్నమ్మ ఇబ్బందిని గమనించిన ఆయన ఆమె చేయి పట్టుకొని నెమ్మదిగా రొడ్డు దాటించారు. ఆమెకు ఎడమ కాలు, ఎడమ చేతికి పక్షవాతం సోకిందని, ఇంత వరకు తనకు పింఛన్ కుడా రావట్లేదని, సదరం సర్టిఫికెట్ కూడా లేదని, అదిఎలా తీసుకోవాలో తెలియక ఇబ్బందిపడుతున్నట్లు ఆమెతెలియజేయడంతో మా సంస్థ మీ కుటుంబానికి అండగా నిలుస్తుందని ఆమెకు భరోసానిచ్చారు.

సిపిఐ బహిరంగసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - బిట్రగుంట: రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సిపిఐ పార్టీ నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను వామపక్షాలు పార్టీ సానుభూతిపరులు ప్రజా సంఘాల నాయకులు అన్ని వర్గాల ప్రజలు సంఘటితంగా విజయ వంతం చేయాలని కావలి డివిజన్ సిపిఐ వ్యవసాయ సంఘం కార్యదర్శి బలిజేపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చాడు ఈనెల 29వ తేదీన నెల్లూరులోని టౌన్ హాల్లో నిర్వహించే భారీ బహిరంగ సభకు పార్టీ నాయకులను సానుభూతిపరులను సమాయత్త పరచ డంలో భాగంగా బోగోలకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లా డుతూ ఈ నెల 17వ తేదీ విశాఖపట్నం నుండి బయలుదేరిన బస్సు యాత్ర 29న నెల్లూరుకు చేరుకుంటుందని పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక విధానాల నుఎండ గట్టాలని కోరారు. పైకార్యక్రమంలో సిపిఐ కావలినియోజకవర్గంకార్యదర్శికొప్పర్తినాగరాజు బోగోలు మండలం సిపిఎం ప్రధాన కార్యదర్శి తుమ్మలవెంకయ్య కోవూరు నియోజకవర్గ సిపిఐ నాయకుడు ఇట్టావెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

యలమవారిదిన్నెలో రాజన్నగుండె భరోసా

విశాలాంధ్ర - నెల్లూరు టౌన్ : నెల్లూరు నగర నియోజకవర్గంలోని 13వ డివిజన్ లకు చెందిన ప్రజలకు ఎనెల్ హాస్పిటల్ వారి సహకారంతో సొంతంగా ఏర్పాటు చేయించిన రాజన్న గుండె భరోసా (ఉచితగుండె వైద్యశిబిరం) కార్యక్రమాన్ని నగరంలోని యలమవారిదిన్నెలో ఉన్నటు వంటి అర్బన్ హెల్త్ సెంటర్ నందు నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనిల్ కుమార్ ప్రారంభించి, పర్యవేక్షించారు. గుండె భరోసా కార్యక్రమంలో 131 మందికి డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందని, ఇప్పటివరకు నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో మొత్తం 1081 మందికి వైద్య పరీక్షలు, 550 మందికి పైగా ఉచితంగా మందులు ఇస్తున్నామన్నారు.. అన్నీ డివిజన్లకు సంబంధించి ప్రతివారం గుండె భరోసా కార్యక్రమం నిర్వ హిస్తామని, ప్రతిఒక్కరూ గుండెకు సంబంధించి పరీక్షలు చేయించు కుంటే ఇబ్బంది ఏమీ లేదని, ఏదైనా సమస్య వుంటే ముందుగా గుర్తించవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ ఊటు కూరు నాగార్జున,వై.ఎస్.ఆర్.సి.పి.నాయకులుతదితరులుపాల్గొన్నారు.

జిల్లా వైసిపి కార్యదర్శి గంధంకు ఘన సన్మానం

విశాలాంధ్ర - కావలి: సంయుక్త సేవా సంస్థ ఉపాధ్యక్షుడు, నెల్లూరు జిల్లా రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యులు, మాజీ సీనియర్ కౌన్సిలర్ గంధం ప్రసన్నాంజనేయులుని నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్య దర్శిగా నియమించిన సందర్భంగా ఆదివారం ఆయనను ఘనంగా సన్మానించారు. స్థానిక వెంగళరావు నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సంస్థ సభ్యులు బుర్లా రఘుకుమార్ రెడ్డి, యమ్ అజీత్‌బాబు, యమ్‌వియన్ ప్రసాద్‌రావు, నేలటూరి శివప్రసాద్ రెడ్డి, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్‌భాషా, దేవర కొండ.విజయ్, బషీర్ అహ్మద్, మహమ్మద్ అహ్మద్, మహమ్మద్‌రఫీ, అజీద్‌అహ్మద్, అబ్దుల్ రెహమాన్, మహబూబ్ బాషా, 22వ వార్డు వాలంటీర్లు ప్రఫుల్ల, వెంగళరావు, గాయత్రి, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని గంధం ప్రసన్నాంజనేయు లుని ఘనంగాసన్మానించారు. ఈ సంద ర్భంగా వక్తలు మాట్లాడుతూ గంధం ప్రసన్నాం జనేయులుని నెల్లూరుజిల్లా వైఎస్సార్ సీపీ కార్య దర్శిగా నియమించడం సంతోషంగా ఉందని, గంధం ప్రసన్నాంజ నేయులు ని కార్యదర్శిగా నియమించిన ఎమ్మెల్యేరామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ధన్య వాదాలు తెలుపుతున్నామన్నారు. గంధం ప్రసన్నా ంజనే యులు కావలి పట్టణంలో రెడ్ క్రాస్, సంయుక్త సేవా సంస్థల ద్వారా అనేక రకాలైన సేవలను కొనసాగిస్తూ ఉండటం గొప్ప విశేషం అని తెలిపారు.

కిరణ్ దంపతులను ఆశీర్వదించిన స్వచ్ఛంధ సంస్థల సభ్యులు

విశాలాంధ్ర - కావలి: విజయభారత్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఆర్.ఎస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుడు యంగల కిరణ్ కుమార్ దంపతులను పట్టణంలోని వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సభ్యులు ఆదివారం ఆశీర్వదించారు. పట్టణంలోని జనతాపేటలో కిరణ్ నూతన గృహప్రవేశం చేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసాదాలు స్వీకరించి, చిరు కానుక అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్ బాష, మొఘల్ సలీం బేగ్, షేక్ ఖాదర్ బి, రఫీఅహమ్మద్, సురేంద్ర, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

భూముల కబ్జాల్లో తాసిల్దారులే సూత్రధారులు : మల్లి

విశాలాంధ్ర - బిట్రగుంట: బోగోలు మండలంలోని తాసిల్దార్ కార్యాలయం వద్దనుండిఅక్కరాజు వారికండ్రిక అటవీ భూములవరకు వంద లాదిఎకరాలుకబ్జాచేసి రియల్ ఎస్టేట్ లపేరుతో కోట్లాది రూపాయలు చేతులుమారడంలో తాసిల్దారుల సూత్రధారులనిదళిత సంఘర్షణ సమితిజిల్లాఅధ్యక్షుడు శెట్టిపల్లిమల్లి ఆరోపించాడు ఇటీవల అక్కరాజు వారికండ్రికలోప్రభుత్వ భూముల దురాక్రమణనుఅడ్డుకుని ఆక్రమిత భూములలోవంటావార్పు కార్యక్రమంనిర్వహిస్తున్న గ్రామస్తులతో కలిసిఆదివారం ఆయనమాట్లాడుతూగతంలోసర్వే నంబర్ 542లో3 .50సెంట్లు భూమినిలలితమ్మ అనేతాసిల్దార్ తనసమీప బంధువుల పేరుతో రికార్డులుసృష్టించి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు40లక్షలకు అమ్ముకున్నారన్నారు. 54 సర్వే నంబరులో35ఎకరాలప్రభుత్వ భూమి నిబిట్రగుంట పద్మా వతి అనే పేరుతో (1బి)సృష్టించిన విషయంలో అప్పటితాసిల్దార్ ప్రశాంత కుమారిపైబిట్రగుంట పోలీస్ స్టేషన్ లోకేసు నమోద యిందన్నారు అయితే ఇప్పుడునకిలీరిజిస్ట్రేషన్‌లతో ఏకంగా 935, 936సర్వే నంబర్లలోని161ఎకరాలప్రభుత్వ భూములకురెవె న్యూ అధికారులు బడా బాబులతోకలిసిఎసరు పెట్టారన్నారు ల్యాండ్ సీలింగ్‌లో ప్రభుత్వంస్వాధీనంచేసుకున్న భూములకుసైతం అధికారపార్టీ నాయ కుల అండదండలతోవారి పిల్లలపేర్లతోకోర్టుల్లో రిట్ పిటి షన్లు వేసితి రిగి భూములనుస్వాధీనం చేసుకునేందుకుప్రయత్నాలు జరుగు తున్నాయన్నారు జరుగుతున్నభూదందాలపైజిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి సమగ్ర సర్వేనిర్వహించాలని లేదంటే లోకాయుక్త, హైకో ర్టులను ఆశ్రయిస్తామన్నారు పై కార్యక్రమంలో గుర్రంవెం కటే శ్వర్లు చేవూరు ప్రసాద్అక్కరాజువారికండ్రికచెంచులక్ష్మీపురంగ్రామస్తులుపాల్గొన్నారు

రూ.60 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 3, 4 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్లకు సంబంధించి రూ.60 లక్షల అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. పట్టణంలోని పాతఊరు 4వ వార్డు కృష్ణుడు బొమ్మ సెంటర్ వద్ద సీసీ రోడ్లు, డ్రెయిన్లకి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభు త్వం కార్యక్రమం పూర్తయిన వెంటనే రెండు నెలల్లోనే ఈ వార్డులకు రూ.40 లక్షల నిధులు మంజూరు అయ్యాయని, మున్సి పాలిటి నుండి మరో రూ.20 లక్షల నిధులతో వార్డుల్లో డ్రైనేజీలు, సిసి రోడ్లు నిర్మించుకునే అవకాశం లభించిందన్నారు.

గణేష్ ఉత్సవ విగ్రహాలను నెలకొల్పి పూజలు నిర్వహిస్తాం

---- విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి ----

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: స్థానిక శ్రీనివాస్ అగ్రహారంలో శ్రీకృష్ణ సాయి కన్వెన్షన్ హాలు నందు ఆదివారంవిక్రమసింహపురిగణేష్ ఉత్సవ సమితివిస్తృత స్థాయి సమావేశ నిర్వహించింది.ఈ సందర్భంగా పలు నిర్ణయాలనుతీసుకుందిభాద్రపదమాసం సెప్టెంబర్ 19వ తేదీ వినాయక చవితి సందర్భంగా నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో వివిధ కూడళ్లలో పలు ఉత్సవ నిర్వాహకులచే తాత్కాలిక గణేష్ ఉత్సవ విగ్రహాలను నెలకొల్పి ఐదు రోజులపాటు పూజలు ఘనంగా నిర్వహిస్తారని సమితి తెలిపింది.సెప్టెంబర్ 23వ తేదీ తాత్కాలికగణేష్ ఉత్సవ విగ్రహాలను సామూహికంగా నిమజ్జనం చేస్తారని తెలిపింది.సెప్టెంబర్ ఒకటవ తేదీ శుక్రవారం నాడు ట్రంక్ రోడ్డు టీవీఎస్ కళ్యాణ సదనందు సాయంత్రం ఐదు గంటలకు కార్పొరేషన్ పరిధిలో గణేష్ ఉత్సవాలు నిర్వహించే అన్ని మంటప నిర్వహకులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు, సమావేశానికి అన్ని గణేష్ ఉత్సవ మంటపనిర్వాహకులను హాజరుకావాల్సిందిగా పిలుపుని చ్చింది.2023 ఉత్సవాలకు సంబంధించి నూతనకమిటీ ఎన్నిక జరుగుతుందని కమిటీలు బాధ్యతలు స్వీకరించ దలచినవారు సమితి అధ్యక్షులు పిట్టి సత్యనాగేశ్వరరావు 8008 170088, కోశాధికారి ఏ వి ఆర్ మోహన్ రావు 939323 7897 లను సంప్రదించాల్సిందిగా సమితి కోరింది. గణేష్ ఉత్సవ విగ్ర హాల నిమజ్జనం కోసం నెల్లూరు చెరువు ఇరుకల పరమేశ్వరి దేవస్థానం వద్ద ఉన్న గణేష్ ఘాట్ మరి యు నెల్లూరు పెన్నానది వారిధి వద్ద నిమజ్జనం కు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నట్లు గణేష్ ఉత్సవ సమితి తెలిపింది .నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ నందు సింగిల్ విండో అనుమతుల కోసం విద్యుత్, మైకు ,పోలీసు, కార్పొరేషన్ పారిశుద్ధ్య వ్యవహారాల అనుమతులు ఒకే చోట ఇచ్చే విధంగా ఉండాలని ప్రభుత్వాధికారులనుసమితి కోరింది.ఈకార్యక్రమంలో విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి గౌరవ సలహాదారుఆనంరంగమయుర్ రెడ్డి,అధ్యక్షుడుపిట్టిసత్యనాగేశ్వరరావు ,కార్యనిర్వహక అధ్యక్షుడు వేలూరు మహేష్, ప్రధాన కార్యదర్శి పి సురేంద్ర రెడ్డి ,కోశాధికారి ఏవిఆర్ మోహన్ రావు, నీలి శెట్టి రాఘవ, కొణిదలసుధీర్,పాతపాటిఅశోక్ ,వంశీధర్ రెడ్డి, చేజర్ల మహేష్ ,ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, నారాశ్రీనివాసులు, కొండపల్లిశ్రీకాంత్,టి.భాస్కర్‌రెడ్డి ,భాస్కర్, హర్షవర్ధన్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరా చేయకుంటే ప్రత్యామ్నాయం చూపరా?

- వెంటనే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలి
- మున్సిపల్ అధికారులపై మండిపడ్డ పెంచలయ్య

విశాలాంధ్ర - కావలి : పట్టణంలో సుమారు 6 రోజుల నుండి నీటి సరఫరా కాకపోతే ప్రత్యామ్నాయం చేయవలసిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని సిపిఎం పట్టణ కార్యదర్శి పెంచలయ్య మండిపడ్డారు. పైపులైన్లు దెబ్బతిని నీటి సరఫరా ఆగినప్పుడు మున్సిపల్ అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయకుండా చోద్యం చూడటం ఏమిటని ప్రశ్నించారు. పూర్తిగా నీటి సరఫరా చేయకుండా అర కోర కంటితుడుపు చర్యలుగా కొన్ని చోట్ల మాత్రమే ఇంటికి ఒక డ్రమ్ము, మూడు లేదా నాలుగు రోజులకు ఒక డ్రమ్ము పోసి చేతులు దులుపుకుంటున్నారని, ముఖ్యంగా పేదలు నివసించే ప్రాంతాలలో 70 శాతం మంది కుళాయిల ద్వారా వచ్చే నీళ్లను త్రాగుతుంటారని, వీరందరూ ఇప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ అధికారులు ట్యాంకర్ల ద్వారా ప్రజలకు పూర్తిగా నీటి సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే ఫెయిల్యూర్

- నియోజకవర్గ ప్రజలు మండిపాటు

విశాలాంధ్ర - కావలి: సొంత వ్యాపారాలపైనే దృష్టి పెట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఫెయి ల్యూర్ అయ్యాడని నియోజకవర్గ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరుసగా రెండుసార్లు ఎన్నికైనా ఒరిగిందేమీ లేదని, దోచుకోవడం, దాచుకోవడం తప్ప చేసిందేమీ లేదంటున్నారు. ఎమ్మెల్యే గా 2014 ఎన్నికల్లో గెలిచినప్పుడు అధికా రంలో లేకపోవడంతో అణచివేస్తున్నారని, గౌరవాలకు భంగం కలిగిస్తున్నారని మరొక అవకాశం కల్పించాలని కోరి, 2019 ఎన్నికల్లో ఓట్లర్లను అభ్యర్థించి గెలిచినప్పటికీ అభివృద్ధి శూన్యమని నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందుతు న్నారు. ప్రధాన సమస్యలను పక్కన బెట్టి ఎదో వచ్చింది, ఇంకేదో రాబోతుంది అని మాయమాటలు చెప్పడం తప్ప సమస్యలకు పరిష్కారాలు చూపడం లేదంటున్నారు. 12 సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న పెద్దపవని ఫ్లై ఓవర్ బ్రిడ్జి వలన పట్టణంలోని ప్రజలతో పాటు, పరిసర ప్రాంతాల్లోని వందలాది గ్రామాల ప్రజలు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, 9 సంవత్సరాల కాలంగా ఎమ్మెల్యేగా ఉండి సాధించినది ఏమని ప్రశ్నిస్తున్నారు. మంచి క్రీడా కారులుగా తయారు కావడానికి అవసంమైన క్రీడా స్థలం గత ప్రభుత్వాలు కేటాయించినా, దాని ఆక్రమణలు నివారించడంలో, మినీ స్టేడియం గా రూపొం దించడంలో కూడా ఫెయిల్యూర్ అని విమర్శిస్తున్నారు. ఉన్నత విద్యావంతు లుగా తీర్చి దిద్దే కేంద్రీయ విద్యాలయం సాధిస్తానని చెప్పి 9 ఏళ్లుగా ఆ మాట ప్రస్తావన కుడా లేకపోవడం, వాటి గురించి ఆలోచించే పరిస్థితి కూడా చేయకపోవడం మేధావులను సైతం కలచి వేశాయి. ఉన్నటువంటి దగదర్తి ఎయిర్ పోర్టు సైతం తరలిపోతున్నా పట్టించుకోకపోవడం, ఆ భూముల్లో గుంటలు తీస్తూ గ్రావెల్ తరలిస్తున్నా పట్టించుకోకపోవడం ప్రజలను విస్మయానికి గురిచేసింది. జిల్లాలో ఉన్న పార్లమెంట్ సభ్యులతో మాట్లాడి బిట్రగుంట రైల్వే అభివృద్ధికి కృషి చేస్తారనుకున్నప్పటికీ ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడుతున్నారు. నియోజకవర్గంలోని అల్లూరు రోడ్డు లో ప్యాసింజర్ రైళ్ళ స్టాపింగ్ ఆగినా ఎటువంటి ఖండన చేయకపోవడం అందరినీ షాక్‌కు గురిచేస్తుంది. హిందూ స్మశాన వాటిక అభివృద్ధి లో గాని, పిల్లలపార్కుల అభివృద్ధిలో గాని ఎలాంటి చొరవ చూపకపోవడం, రోడ్లను పట్టించుకోక పోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కావలి పట్టణానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విచ్చేసిన సమయంలో కూడా ఎమ్మెల్యే ఈ సమస్యల గురించి ప్రస్తావించకపోవడం ఎమ్మెల్యే కు నియో జకవర్గ అభివృద్ధి మీద ఏ పాటి శ్రద్ధ ఉందో అర్థం చేసుకోవచ్చు అంటున్నారు. రాజకీయాల్లోకి రాక ముందు తన ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ప్రస్తుతం అధికారంలో ఉండి కూడా ఎలాంటి సేవా కార్యక్రమాలు చేయలేకపోతున్నాడని విమర్శలు వస్తున్నాయి. ముచ్చటగా మూడవసారిహ్యాట్రిక్‌విజయంసాధించాలనుకుంటున్న ఎమ్మెల్యే కలలు సాకారం అవుతాయో,లేకరానున్నఎన్నికల్లోప్రజలుఏ విధంగా తీర్పు ఇస్తారో వేచిచూడాలి.

పంట పొలంలోకి వస్తున్న నీరు - అవస్థల్లో రైతులు

విశాలాంధ్ర - బుచ్చిరెడ్డిపాలెం: ఇరిగేషన్ కాలవ కుండా ఇష్టానుసారంగా అధికారులు నీళ్లు వదలడంతో పంట పొలాల్లోకి నీరు చేరి పైరు దెబ్బతింటోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఆదివారం సాల్మన్ పురం వద్ద ఇరిగేషన్ కాల్వ నుండి కానుగ చెట్ల సెంటర్ వద్ద ఉన్న పొలాలు కోతకు రావ డంతో అధికారులకు నీళ్లు అందించవద్దని రైతులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసి పది రోజులు గడుస్తున్నా ఇప్పటికీ అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో పొలం దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర - అనుమసముద్రంపేట: ఏ ఎస్ పేట మండలంలోని పందిపాడు గ్రామం నందు జరిగిన వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన వైసీపీ నాయకులు అల్లంపాటి కొం డారెడ్డి కుమా రుడు అల్లంపాటి మదన్ మోహన్ రెడ్డి నలుగు కార్యక్రమం లో పాల్గొని నూతన వరుని ఆశీర్వదించారు.ఆయనతోపాటు ఏఎస్‌పేట మండల పరిషత్ అధ్యక్షు రాలు శ్రీమతి బి.పద్మజారెడ్డి, జేసి ఎస్ మండల కన్వీనర్ వెంకటరమేష్‌రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు నరసింహ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు సంధాని భాష, శ్రీనివాసులురెడ్డి భాష సభ్యులురియాజ్ అహ్మద్,అల్లంపాటి కొండారెడ్డి, టీడీపి నాయకులువెంకటకృష్ణారెడ్డి,పరిధిలోనిఅన్నిపంచాయతీలవైసిపినాయకులుపాల్గొన్నారు

మొదటి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న రాజేష్

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని కొండస ముద్రం గ్రామం లో తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లి మాధవరావు తండ్రి గారైన కొల్లినరసింహ మొదటి వర్ధంతి కార్యక్రమంలో కందుకూరు నియోజ కవర్గం యువ నాయకుడు తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపా ధ్యక్షులు ఇంటూరి రాజేష్ పాల్గొని కొల్లి నరసింహం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్ర మంలోతెలుగుదేశం నాయ కులు పాల్గొన్నారు.

కావలి టిడిపి టికెట్‌పై ఎటూ తేల్చని అధిష్టానం

అయోమయంలోతెలుగుతమ్ముళ్లు - కళతప్పిన తెలుగుదేశం కార్యాలయం
- వైసీపీలోకి జారిపోతున్న క్యాడర్

విశాలాంధ్ర - కావలి: తెలుగుదేశం పార్టీ టికెట్ ఆశించే ఆశావహులు ఎక్కువ కావడంతో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎవరనేది అధిష్టానం తేల్చలేక దాటవేత ధోరణి అవలంభిస్తుంది. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం వరకు ఎంతో ఉత్సాహంగా పార్టీ కార్యక్రమాలను తన భుజస్కంధాలపై వేసుకొని వాటిని విజయ వంతం చేసిన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మాలే పాటి సుబ్బానాయుడు ఒక్కసారిగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ, ద్వితీయ శ్రేణి క్యాడర్ తో మమ అనిపి స్తున్నారు. తనకు టికెట్ దక్కదన్న నిరాశలో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటం, ఆశావహులు మరో పక్క తమ ప్రయత్నా లను ముమ్మరం చేయడంతో తెలుగు తమ్ముళ్లలో నైరాశ్యం నెలకొంది. ఎవరితో ఉంటే ఏమవుతుందో, ఎవరికి మద్దతు తెలిపితే ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అర్థం కాక పార్టీ కార్యాలయం వైపు తెలుగు తమ్ముళు రావడం మానేశారు. పార్టీని బలోపేతం చేసే దిశగా మహిళలు చేపట్టిన మహాశక్తి కార్యక్రమం కూడా నిలిచిపో యింది. ఇక స్థానిక సమస్యలపై పోరాటలు కానీ, అక్రమాలపై ప్రశ్నించే పరిస్థితి గానీ లేకుండా పోయింది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బిద రవిచంద్ర సొంత నియోజకవర్గం కావడంతో ఆయన ప్రతిపాదించిన వ్యక్తికి మాత్రమే టికెట్ లభిస్తాదనేది జగమెరిగిన సత్యం. ఆయన ఆరోగ్యం సరిగా లేక నియోజ కవర్గా నికి దూరం కావడంతోనే ఈ సమస్య వచ్చిందని, పార్టీ నష్టపోకుండా వెంటనే ఆయన చంద్రబాబు వద్ద అభ్యర్థి విషయం తేల్చాలని తెలుగు తమ్ముళ్ళు కోరుకుంటున్నారు. మరో పక్క స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కావలి పట్టణంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తూ, వార్డులోని ప్రజలకు భరోసా కల్పిస్తూ, తెలుగుదేశం నాయకులను, కార్యకర్తలను వైసీపీలోకి ఆహ్వానిస్తూ కండువాలు కప్పి పార్టీని బలోపేతం చేస్తూ ముచ్చటగా మూడవసారి ఎమ్మెల్యే గా గెలవడానికి పునాదులు సిద్ధం చేసుకుంటూ ముందుకు సాగుతున్నాడు. ఆర్థికంగా బలవంతుడైన ఎమ్మెల్యే ను ఢీ కొట్టాలంటే, ఆర్థికంగా బలవంతుడైన విద్యావంతుడు, స్థానికంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడగల నిజాయితీ పరుడు, సేవాతత్పరుడు, సొంత నిధులను సైతం ఖర్చు చేయగల సామాజిక స్పృహ గల మంచి మనిషి అవసరం అనేది నియోజకవర్గ ప్రజల భావన. అభ్యర్థి విషయంలో త్వరితగతిన తెలుగుదేశం అధిష్టానం చర్యలు చేపట్టకపోతే జిల్లాలో విజయం సాధించడానికి అవకాశం ఉన్న సీట్‌ను తెలుగుదేశం పార్టీ కోల్పోయినట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

ప్రశాంతతకు, పర్యాటకానికి చిహ్నంగా స్మారక మందిరాల నిర్మాణాలు



విశాలాంధ్రబ్యూరో - నెల్లూరు: ఉదయగిరి నియోజకవర్గ కేంద్రంలో దివంగత మంత్రివర్యులు మేకపాటి గౌతమ్ రెడ్డి పేరున నిర్మిస్తున్న స్మారక కట్టడం, ధ్యాన మందిరాలు ప్రశాంత తకు, పర్యాటకానికి చిహ్నంగ ఉం దాలని, ఆ విధంగా నిర్మా ణాలు చేయాలని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేక పాటి రాజమోహన్‌రెడ్డి అన్నారు.ఆదివారం నెల్లూరులోని మేకపాటి నివాసంలో ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డితో కలసి ఆర్కిటెక్ ఇంజనీర్ ఢిల్లి బాబుతో ఉదయగిరిలో నిర్మించనున్న స్మారక కేంద్రం నిర్మాణం గురించి మాట్లాడారు .ఈ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ సుమారు రూ.5 కోట్ల రూపా యల వ్యయంతో మూడున్నర ఎకరాల విస్తీ ర్ణంలో నిర్మిస్తున్న మేకపాటి గౌతమ్ రెడ్డి స్మారక కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న నిర్మాణాలు ప్రతి ఒక్కరూ ఆస్వాదించే విధంగా, దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి జ్ఞప్తికి వచ్చేలా నిర్మాణాలు సాగాలని సూచించారు.

వేమిరెడ్డిని కలిసిన పల్లిపాడు గ్రామస్తులు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నెల్లూరులోని ఆయన నివాసంలోపలువురు పల్లిపాడు గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిశారు. వేమిరెడ్డిప్రభా కర్‌రెడ్డి రెండోసారి పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికవడంపై గ్రామస్థులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పల్లిపాడు గ్రామ మాజీ సర్పంచి జయరామయ్య మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు గ్రామాన్ని దత్తత తీసుకుని అనేక అభివృద్ధి కార్యక్ర మాలు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచి సుమన్‌రెడ్డి, ఎంపీటీసీ నరసిం హం, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మకు పొంగళ్లు

విశాలాంధ్ర - కొండాపురం : మండలంలోని సాయిపేట పంచాయతీలో వెల్లటూరివారిపాలెం, ఇసుకపాలెం, మక్కెన వారిపాలెం గ్రామా లు సంయుక్తంగా నిర్మించుకున్న పోలేరమ్మ తల్లికి ఆదివారం పొంగళ్ల కార్యక్రమం జరిగింది. గత రెండు వారాలుగా అమ్మవారికి చద్ది నైవే ద్యాన్ని పెట్టారు. మూడవవారం మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పొంగళ్లుపెట్టి నైవేద్యం చెల్లించి. మొక్కులు తీర్చుకున్నారు. ఈవి ధంగా అమ్మ వారికి పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకుంటే తమ కుటంబాలకు మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం.

స్పందన గ్రీవెన్స్‌కు మండల అధికారులందరూ హాజరు కావాలి

---- ఎంపీడీవో ----

విశాలాంధ్ర - వరికుంటపాడు : సోమవారం ఉదయం 10 గంటలకు జగనన్నకు చెబుదాం స్పందన గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల అభి వృద్ధి అధికారి చేవూరి శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తప్పకుండా హాజరుకావాలని ఆమె సూచిం చారు. ఎవరికి ఇటువంటి మినహాయింపు లేదని ఆమె తెలిపారు.

శివసాయి డిగ్రీ కాలేజీ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - కలువాయి : విక్రమ సింహపురి యూనివర్సిటి విడుదల చేసిన డిగ్రీ 5వ సెమిస్టరు ఫలితాలాల్లో శ్రీ శివసాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు.మండలస్థాయిలో 9.60 పాయింట్లతో ఏ పుష్ప ప్రధమ స్థానం,9.49 పాయింట్లతో టి శ్రావ్య ద్వితీయ స్థానం,9.41పాయింట్లతో బి.శివదీప్తి తృతీయ స్థానం సాధించారు. నులను కళాశాల ప్రిన్సిపాల్ జి నరేంద్ర కుమార్ అభినందించారు.విద్యార్థినుల విజయానికి కారుకులైన అధ్యాప కులకు ,విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివసాయి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు,కళాశాల ఏవో దేవదానం, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఓటర్ నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - కలువాయి : కలువాయి మండలంలోని, పర్ల కొండ గ్రామం లో పోలింగ్ బూత్ నెంబర్ 33 ఓటర్ లిస్టును వెంకటగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఎస్.ఎస్. ఆర్ నాయుడు పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ18 సంవత్సరాలు నిండిన వారికి "ఫారం '6 అప్లికేషన్" ఇచ్చి ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేర్చుకోవలసినదిగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గం కన్వీనర్ ఎస్.ఎస్.ఆర్ నాయుడు, బూత్ కమిటీ అధ్యక్షుడు పోకూరి శివాజీ, బూత్ కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు మల్లికార్జున నాయుడు, మండల నాయకులు సోంపల్లి మహేష్, పొత్తూరు వెంకటేశ్వర్లు, తదితర నాయకులు పాల్గొన్నారు

డాక్టర్ ఏకే బ్యూలాకు ఘనసన్మానం

విశాలాంధ్ర - బిట్రగుంట: బోగోలుమండలం విశ్వనాథరావు పేటకు చెందినవాకర్స్ అసోసియేషన్ గౌరవఅధ్యక్షుడు ఏ కె సుందరరాజు కుమార్తె డాక్టర్ ఏకే బ్యూలానుబిట్రగుంటవాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారంరైల్వే క్రిడామైదా నంలోఘనంగాసన్మానించారు ఇటీవల డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ నిర్వహించిన పోస్ట్ గ్రాడ్యుయేషన్ పరీక్షల్లో ఉత్తమ ఫలితం సాధించి తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీలో కాన్పులు గర్భకోశ వ్యాధుల నిపుణులు సీటు సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు పై కార్యక్రమంలో డాక్టర్ కొర్ర చంద్రశేఖర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శశి కుమార్ జిల్లా పరిషత్‌ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యా యుడు గంగాధర్ సీనియర్ వాకర్స్ గుత్తిప్రభాకర్ బర్నాడ్ సత్యనారాయణ ఆచార్యులుతదితరులుఉన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో ఓటర్ చేతన్ మహాభియాన్

విశాలాంధ్ర - కావలి: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి ఆదేశానుసారం కావలి పట్టణంలోని ముసునూరు 15వ వార్డు నందు ఓటర్ చేతన్ మహాబి.యాన్ కార్యక్రమం బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టు బోయిన బ్రహ్మానందం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మా నందం మాట్లాడు తూ ఓటర్ చేతన్ మహాభియాన్ కార్యక్రమం ఒక ముఖ్య ఉద్దేశం ఓటరు లిస్టులలో జరిగిన అవకతవకలను గుర్తించి, వాటిని సరి చేసే ప్రక్రియలో భాగస్వామ్యం అవడం అని తెలిపారు. కొత్త ఓటర్లను గుర్తించి వారిని ఓటర్‌గా నమోదు చేయించి వారికి ఓటు పై అవగా హన కల్పించడం అని తెలిపారు. దీనిపై ప్రతి కార్యకర్తకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. సచి వాలయ పరిధిలో భాజపా నాయకులు ఎలా పనిచేయాలి, కొత్త ఓటర్లను గుర్తించడం, మరణి ంచిన వారి ఓట్లను తొలగించటం తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా ముసు నూరు ప్రాంతానికి చెందిన దేవళ్ళ రాకేష్, వారి మిత్ర బృందం పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పరుసు వెంకటేశ్వర్లు, పట్టణ ఉపా ధ్యక్షులు కోడూరు మురళీ కృష్ణ, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మంగమూరి వెంకట్ రెడ్డి, బీజెవైఎం ప్రధాన కార్యదర్శి కూరాకుల సవీంద్ర, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షులు కామినేని ఉద యలక్ష్మి, బిజెపి సీనియర్ నాయకులు కొండరాజు పిచ్చయ్య, ఎస్సీ మోర్చా పట్టణ కార్యదర్శి మంద కోటేశ్వరరావు, వేణు, షేక్ మౌలాలి,సతీష్,రవీంద్ర, శ్యామ్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టుకతోనే సేవాభావం అలవర్చుకున్న డా.బివి రమణ : ఎమ్మెల్యే

వైభవంగా డాక్టర్ బి.వి.రమణ షష్టిపూర్తి వేడుకలు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : డాక్టర్ బి.వి.రమణ పుట్టుకతోనే సేవా భావం అలవర్చుక న్నారని కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో శ్రీరామగిరి భ్రమరాంబ సుబ్బారావు కళ్యాణమండపం నందు ఆదివారం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రాణ, యోగ, ధ్యాన శిక్షణ గురువు, అమ్మ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు డాక్టర్ బి.వి.రమణ,సులోచన దంపతుల షష్టిపూర్తి మహోత్సవం కార్యక్రమం వైభవంగా జరిగింది. డాక్టర్ బి.వి.రమణ దంపతులను శాసనసభ్యులు మహీధర్ రెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీమాల్యాద్రి లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ వేద పండితులు బివి రమణ దంపతులకు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.వి.రమణకు పుట్టుక నుంచే సేవాభావం అలవడిందని అన్నారు. ఏ కార్యక్రమంలోనైనా తన వంతు సాయం అందిస్తూ ఉంటారన్నారు. భర్తకు తగిన భార్యగా సేవ చేయడంలో ఆమె ఎప్పుడూ బివి రమణకు సహకరిస్తూ ఉంటారని అన్నారు. పుట్టేటప్పుడు ఎవరూ తీసుకొని రారు, పోయేటప్పుడు ఎవరూ తీసుకుని పోరు అనే సామెతను ప్రతి ఒక్కరూ గుర్తించుకుని తనకు ఉన్న దానిలోనే తోటి వారికి సాయం చేస్తూ, తన ఉన్నంతకాలంలో సమాజా నికి మనమేం చేసాము అనే భావన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని అన్నారు. అలాంటి సేవా భావం కలిగిన వ్యక్తి డాక్టర్ బి.వి.రమణ అని కొనియా డారు. డాక్టర్ బి.వి.రమణ దంపతు లకు సాయినాధుని ఆశీస్సులు ఉండాలని, మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని శాసనస భ్యులు మహిధర్‌రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ బి.వి.ర మణ లాంటి సేవా భావం కలిగిన వ్యక్తి నాయి బ్రాహ్మణులలో ఉండటం మా అదృష్టం అని అన్నా రు. సంఘం పరంగా ప్రతి కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. డాక్టర్ బి.వి రమణ మాట్లాడుతూ తన షష్టిపూర్తి మహోత్సవ కార్యక్రమం శాసనసభ్యులు మహీధర్‌రెడ్డి, బంధువులు, మిత్రుల మధ్య జరుపు కోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పేదరికంలో పుట్టి వసతి గృహాల్లో చదువు కొని ఎన్నో కష్టాలు పడ్డ తనకు చిన్నప్పటినుంచి సేవ అంటే ఎంతో ఇష్టం అని అన్నారు. సేవలోని దైవత్వాన్ని చూసుకుంటానని డాక్టర్ బి.వి రమణ అన్నారు. ఎదుటివారి ఆనందంలోనే తనకు సం తృప్తి ఉంటుందని అన్నారు. తన షష్టిపూర్తి మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరంఅమ్మ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సమాజ సేవకులకు సేవ రత్న పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎంఈఓ 2 సుబ్బారెడ్డి, వలేటి వారిపాలెం జడ్పిటిసి ఇంటూరి భారతి, జనార్ధన స్వామి ఆలయ చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - వరికుంటపాడు : వరికుంటపాడు మండలం తూర్పు పాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాలకొల్లు విజయభాస్కర్ రెడ్డి మేనకోడలు ప్రత్యూష వివాహ వేడుకలు నెల్లూరులోని పివిఆర్ కళ్యాణ మండపము నందు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని రామారావు, వరికుంటపాడు టిడిపి మాజీ కన్వీనర్ చంద్ర వెంకయ్య నాయుడు హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు విజయభాస్కర్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం టిడిపి నాయకులు పాల్గొన్నారు

మార్పు మొదలైంది : మాజీ జెడ్పిటిసి

విశాలాంధ్ర - కొండాపురం : మండలంలోని ప్రజల్లో మార్పు మొదలయిందని కొండాపురం మాజీ జెడ్పిటిసి దామా మహేశ్వరరావు అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాల యంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పై ప్రజలకు విరక్తి పుట్టిందని ప్రజల్లో మార్పు మొదలైందని యువగలం పాదయాత్ర కు , చంద్రబాబు బహిరంగ సభలకు ప్రజలు తరలివస్తున్నారని అన్నారు . మార్పు జరిగిందంటానికి ఇదే సంకేతమని ఆయన తెలిపారు నాలుగు సంవత్సరాల మూడు నెలల పాటు వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉంటే చేసిన అభివృద్ధ లేదని అన్నారు టిడిపి నాయకులు కార్యకర్తలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి వేధించారని అన్నారు అంతే కాకుండా దళితులు బీసీ మైనార్టీ కులాలపై దాడులు పెరిగాయని అన్నారు అడిగిన వారిని పోలీస్ స్టేషన్లో పెట్టి తప్పుడు కేసులు నమోదు చేయించారన్నారు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీకి బుద్ధి చెప్పాలని ప్రజలు ఎదురుచూ స్తున్నారని తెలిపారు మండలంలో టిడిపి పార్టీ బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని, చంద్రబాబు నాయుడు, లోకేష్ ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు పార్టీలో వర్గ విభేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో ఎక్కువ సీట్లు వచ్చేందుకు ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త పనిచేయాలని అని కోరారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు అంబటి సురేంద్ర ,కిలారి నరేంద్ర ,నరసింహులు, సునీల్ ,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఆపద్బాంధవ సేవలకు ఉత్తమ సేవా రత్న అవార్డు

విశాలాంధ్ర - కావలి: పట్టణంలోని ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు దామ మధుసూదన్ రావుకు ఉత్తమ సేవా రత్న అవార్డు లభించింది. ఆదివారం కందుకూరులోని జనార్ధన స్వామి కళ్యాణ మండపంలో అమ్మ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ బి.వి.రమణ ఉత్తమ సేవా రత్న అవార్డు - 2023 ను మధుసూదన్ రావుకు అందజేయడం జరిగింది. కావలి పట్టణం నందు పేదలకి ప్రతిరోజు ఒక్కరికి ఐనా అన్నం పెట్టాలి అనే నినాదంతో చేస్తున్న సేవా కార్యక్రమాలకు గాను ఈ అవార్డు అందజేయటం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ బి.వి.రమణ తెలిపారు. ఈ సందర్భంగా మధుసూదన్ రావు మాట్లాడుతూ మా సంస్థ చేసే సేవా కార్యక్రమలను గుర్తించి సేవా రత్న అవార్డు అందజేయటం ఆనందనీయమని, ముందు ముందు ఇంకా సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తానని, సంస్థ కు సహకరిస్తున్న దాతలు ప్రతి ఒక్కరికీ ఈ అవార్డు అంకితం అని తెలిపారు.

నేటి నుండి పల్లెపల్లెకి పసుపులేటి

విశాలాంధ్ర - కావలి: ప్రముఖ పారిశ్రామికవేత్త, పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ నిర్వహిస్తున్న పల్లె పల్లెకి పసుపులేటి కార్యక్రమం కావలి రూరల్ మండలం రుద్రకోట లో సోమవారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభం కానుంది. పల్లెల్లోని కష్టాలను తెలుసుకొని, వారి సమస్యలను తీర్చడానికి నిర్వహించ తలపెట్టిన ఈ కార్యక్రమంలో పల్లె ప్రజలు ఆయనకు హారతులు పట్టి సాదర స్వాగతం పలుకుతున్నారు. ప్రజా సేవ చేయడానికి మాత్రమే వస్తున్నానని, దోచుకోవడానికి, దాచుకోవడానికి కాదు అని వారికి వివరిస్తూ వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపుతున్నారు. నియోజకవర్గాన్ని దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దటానికి అవకాశం కల్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

వాహనాలకు వేలం నిర్వహణ

విశాలాంధ్ర - కావలి : స్థానిక స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుకున్న, ప్రభుత్వపరం చేయబడిన ఒక ఆటో, రెండు బైక్ లకు శనివారం వేలం నిర్వహించారు. నెల్లూరు జిల్లా సెబ్ ఎన్ఫోర్స్ మెంట్ సూపరింటెండెంట్ ఎస్.రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలంలో ప్రభుత్వం నిర్దేశించిన మొత్తం కన్నా ఎక్కువ రాబట్టారు. ప్రభుత్వం రూ.1,55,000 నిర్దేశించగా రూ.1,58,200 లకు వేలంలో వ్యక్తులు పాడుకోవడంజరిగింది. జీఎస్టీ ద్వారా అదనంగా రూ.18,984-లు ప్రభుత్వ ఖజానాకు జమచేయడం జరిగినదని, మొత్తంగా రూ.1,77,184 ప్రభుత్వానికి ఆదాయం వచ్చినదని, ఇది ప్రభుత్వం నిర్ణయించిన ధరల కన్నా 14.3 శాతంఅధికమని కావలి సెబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు.

బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో గొప్ప జాబ్ మేళా

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : సెప్టెంబరు రెండవ తేదీ మరియు మూడవ తేదీలలో మంగళగిరి హైవే వద్ద 500 కంపెనీలతో 50 వేల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బోడెరామచంద్ర యాదవ్ గారి ఆధ్వర్యంలో గొప్ప జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో రోజురోజుకు పెరిగిపోతున్నటువంటి నిరుద్యోగ సమస్యను పరిష్కరించే దిశగా రామచంద్ర యాదవ్ గారు ప్రయత్నం చేయటం గొప్ప పరిణామం అన్నారు తాత్కాలిక పథకాలు కాదు శాశ్వత ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అనేటువంటి ఆలోచనతో 500 కంపెనీలతో మాట్లాడి గతంలో ఎవరు చేయలేనటువంటి ఒకేసారి 50వేల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నటువంటి రామచంద్ర యాదవ్ గారి ఆలోచన విధానం నిరుద్యోగులకు మంచి ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు నిరుద్యోగులు సద్వినియోగపరుచుకోవాలని శ్రీనివాసరావు ఒక ప్రకటన తెలిపారు.

రాపూరు జెమ్స్ పాఠశాలలో మదర్ థెరీసా జయంతి వేడుకలు

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు పట్టణంలోని జెమ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నోబెల్ శాంతి బహుమతి మరియు భారతరత్న అందుకున్న మదర్ థెరీసా 113 వ జయంతిని శని వారం ఘనంగాని ర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ బుల గాకుల మునీంద్రా రెడ్డి మదర్ థెరీసా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమం లోఉపాధ్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

గూడూరు - మనుబోలు మధ్య అతి పొడవైన

రైల్వే ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన దక్షిణమధ్య రైల్వే

విశాలాంధ్ర - బ్యూరోనెల్లూరు : గూడూరమనుబోలుమధ్య మూడోలైన్ పనుల్లో భాగంగా 2.2 కిలోమీటర్ల పొడవునూతన రైలు ఫ్లైఓవర్‌ను నిర్మించారు. ఈ ఫ్లైఓవర్ విజయవాడ - రేణిగుంట చెన్నై నుండి విజయవాడ రైళ్ళరాకపోకలకుఎటువంటిఆటంకములేకుండారైళ్లసజావుగానడవడానికి వీలు కల్పిస్తుంది. దక్షిణ మధ్య రైల్వే తన రైలునెట్‌వర్క్ పరిధిలోని రైలు కదలికలను సులభతరం చేయడానికి రైలు మౌలిక సదుపాయాలను నిరంతరం అభివృద్ధి చేస్తూ, అధిక సంఖ్యలో రైళ్లు నడవడానికి దోహదపడుతు రైళ్ల నిర్వహణను సులబభతరం చేస్తుంది. ఇందులో భాగంగా విజయవాడ డివిజన్‌లోని గూడూరు-మనుబోలు రైల్వే స్టేషన్‌ల మధ్యకొత్త రైల్ ఓవర్ రైల్ (ఆర్. ఓ.ఆర్)ను నిర్మించి ప్రారంభించారు. గూడూరు-మనుబోలు మధ్య మూడో లైన్ పనుల్లో భాగంగా రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్.వీ.ఎన్.ఎల్) ఈఆర్‌ఓఆర్ ఫ్లై ఓవర్‌ను నిర్మించింది. 2.2 కి.మీల నిడివితో నిర్మించిన ఈ రైల్ ఫ్లైఓవర్ దక్షిణ మధ్య రైల్వేలో 7వ రైల్ ఓవర్ రైల్‌గా నిలిచింది. ఇంతేకాకుండాఇది జోన్‌లో అతి పొడవైన ఆర్‌ఓఆర్/రైల్ ఫ్లైఓవర్ కూడా. గతంలో జోన్‌లో అత్యంత పొడవైన రైల్ ఫ్లైఓవర్ 40 మీటర్లు మాత్రమే ఉండేది అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 2.2 కిలోమీటర్ల పొడవుకలిగిన ఈ ఫ్లైఓవర్‌ను కేవలం రెండేళ్ల వ్యవధిలో నిర్మించబడినది. ఈ ఫ్లైఓవర్ పిఎస్‌సీ (ప్రీ-స్ట్రెస్డ్ కాంక్రీట్) కాంపోజిట్ గర్డర్‌లను కలిగిఉంది. ఇది స్వాభావికమైన అధిక ప్రవాహ సామర్థ్యం కలిగి తక్కువ నిర్వహణ ఖర్చులతో నిర్మించబడినది. దీని నిర్మాణానికి అదనంగా ఫ్లైఓవర్ యొక్క సబ్‌స్ట్రక్చర్, పిఎస్‌సీ గిర్డర్‌లు స్లాబ్‌లకు హై గ్రేడ్ కాంక్రీట్ స్ట్రక్చరల్ స్టీల్‌ను ఉపయోగించారు. వంతెన యొక్క కొలతలు అందుబాటులో ఉన్న రైల్వే భూమిలో ప్రాజెక్టును సజావుగా అమలు చేయడానికి వీలు కల్పించే విధంగా మరియు అధిక మొత్తంలో భూసేకరణ సమస్యలను నివారించడానికి అనుగుణముగా ప్రణాళిక చేయబడినది. ఈ సింగిల్ లైన్ వంతెన రెండు దిశలలో రైళ్ల కదలిక కోసం పొందించబడింది32.5 టన్నులయాక్సిల్‌లోడ్‌తో రైళ్లను సజావుగానడిపేందుకు ఉపయోగ పడుతుంది గ్రాండ్ ట్రంక్ రూట్‌లో ఉన్న గూడూరు రైల్వే స్టేషన్, ఇది దక్షిణ మధ్య రైల్వే దక్షిణ రైల్వేల మధ్య వివిధ రైళ్ల రాకపోకలకు ఇంటర్‌చేంజ్ పాయింట్. నిరంతరం రైళ్ల రాక పోకలతో రద్దీగా ఉన్న ఈ విభాగంలో రైళ్ల కదలికలను సులభతరం చేయడానికి ఈ కొత్త రైలు ఫ్లైఓవర్ సహాయపడుతుంది. ఈ ఫ్లైఓవర్ ప్రారంభించడం వల్ల గూడూరు స్టేషన్ మీదుగా విజయవాడ నుండి రేణిగుంట, చెన్నై నుండి విజయవాడ మధ్య ఏకకాలంలో నడిచే రైళ్ల రాకపోకలు సులభతరం అవుతాయి. గతంలో, ఒక వైపు రైలు కదలికను సులభతరం చేయడానికి వేరొకవైపు కదలికను నిలిపివేయ వలసి వచ్చేది. కాని ఇప్పుడు ఏకకా లంలో రైళ్ల రాకపోకల సౌకర్యాలును రైళ్ల సగటు వేగాన్ని మెరుగుపరుస్తాయి ఈ సెక్షన్ లోరైలు కదలికల సామర్థ్యాన్నిమెరుగుపరుస్తాయిదక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్‌జైన్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రైల్ ఫ్లైఓవర్‌ను నిర్మించినందుకు దక్షిణ మధ్య రైల్వే మరియు ఆర్ వీఎన్ఎల్ అధికారులను సిబ్బందిని అభినందించారు. గూడూరు స్టేషన్ ప్రధాన జంక్షన్‌గా రైళ్ల రాకపోకల సంఖ్య ఎక్కువగా ఉండటం తోపాటు ఇంటర్‌చేంజ్ పాయింట్ కావడంతో ఈ రకమైన రైలు వంతెన ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. రద్దీగా ఉండే గూడూరు స్టేషన్ వద్ద రైళ్లు వేచి ఉండే సమయాన్ని ఎంతగానోతగ్గించడంలో ఇదిసహా యపడుతుందని ఆయన పేర్కొన్నారు.